ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఖరారు

కార్యక్రమాల వివరాలను వెల్లడించిన కలెక్టర్

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లాలో మూడు రోజుల ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లాలో 23, 24, 25 తేదీలలో మూడు రోజులపాటు పర్యటించనున్నారు. ఆ మేరకు సీఎం పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ విజయరామరాజు గురువారం పత్రికలకు విడుదల చేశారు. ఆ వివరాలిలావున్నాయి. ఈనెల 23వ తేదీన ఉదయం 10.15 గంటలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి 10.35 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. 10.45 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 11.30 గంటలకు కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 11.35 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11.50 గంటలకు కడపలోని అమీన్‌పీర్ దర్గాకు చేరుకుంటారు. 11.50 నుంచి మధ్యాహ్నం 12.20 గంటల వరకు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. 12.20 గంటలకు దర్గా నుంచి బయలుదేరి 12.35 గంటలకు రాష్ట్ర పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి స్వగృహానికి చేరుకుంటారు. 12.35 నుంచి 12.45 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. 12.45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఇంటికి 12.50 గంటలకు చేరుకుని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. మధ్యాహ్నం 1.00 గంటకు మల్లికార్జునరెడ్డి ఇంటి నుంచి బయలుదేరి 1.15 గంటలకు మాధవి కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. 1.15 నుంచి 1.25 గంటల వరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ కుమారుడి వివాహ వేడుకలకు హాజరవుతారు. 1.25 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 1.45 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 2.05 గంటలకు కమలాపురంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 2.15 గంటలకు బహిరంగసభ వేదిక వద్దకు చేరుకుంటారు.

2.15 నుంచి 2.25 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. 2.30 నుంచి 3.45 గంటల వరకు బహిరంగసభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. 3.55 గంటలకు కమలాపురం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 4.00 నుంచి 4.30 గంటల వరకు స్థానిక నేతలతో మాట్లాడతారు. 4.35 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 4.50 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. 5.00 గంటలకు ఇడుపులపాయ వైఎస్సార్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తర్వాత మరుసటి రోజు 24వ తేదీన ఉదయం 9.00 గంటలకు వైఎస్సార్ గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుంటారు. 9.10 నుంచి 9.40 గంటల వరకు వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. 9.45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 10.00 నుంచి 12.00 గంటల వరకు ఇడుపులపాయలోని చర్చిలో ప్రార్థనల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.05 గంటలకు వైఎస్సార్ ఎస్టేట్‌కు చేరుకుని 12.15 నుంచి 12.30 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు.12.35 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి 12.40 గంటలకు పులివెందులలోని భాకరాపురంలోగల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 1.10 నుంచి 1.20 గంటల వరకు విజయ హెరామ్స్ జంక్షన్‌ను ప్రారంభిస్తారు. 1.30 నుంచి 1.40 గంటల వరకు కదిరిరోడ్డు జంక్షన్‌ను, విస్తరణ రోడ్డును ప్రారంభిస్తారు. 1.50 నుంచి 2.00 గంటల వరకు కూరగాయల మార్కెట్ ప్రారంభిస్తారు. 2.05 నుంచి 2.20 గంటల వరకు మైత్రి లే అవుట్‌ను ప్రారంభిస్తారు. 2.35 నుంచి 2.50 గంటల వరకు రాయలాపురం వంతెనను ప్రారంభిస్తారు. 3.00 నుంచి 3.30 గంటలవరకు డాక్టర్ వైఎస్సార్ బస్టాండును ప్రారంభించి ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. 3.35 నుంచి 3.55 గంటల వరకు అహోబిలపురం స్కూలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. 4.05 నుంచి 4.20 గంటల వరకు 10 ఎంఎల్‌డీ ఎస్‌టీపీని ప్రారంభిస్తారు. 4.30 నుంచి 4.45 గంటల వరకు జీటీఎస్‌ను ప్రారంభిస్తారు. 5.00 గంటలకు భాకరాపురం హెలిప్యాడ్ చేరుకుని 5.40 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. 25వ తేదీన ఉదయం 8.40 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్ నుంచి బయలుదేరి 9.05 గంటలకు పులివెందుల భాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.9.15 నుంచి 10.15 గంటల వరకు సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొంటారు. 10.25 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి 11.00 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 11.00 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి 11.55 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని 12.20 గంటలకు తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

పగలే వెన్నెల

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పురపాలిక అధికా రుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్ట పగలు కూడా వీధిదీపాలు వెలుగు తూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపు తున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా కావడమే కాకుండా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లుల భారం పడు తోంది. ఎర్ర గుంట్ల నగర పంచాయతీ పరిధిలోని చాలావీధులలో వీధిలైట్లు నిరంత రం వెలుగుతున్నా యన్న ఆరోపణలు ఆయా ప్రాంతాల ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. కొన్ని వీధులలో మరమ్మత్తులకు గురైన లైట్లు ఉండగా ఇంకొన్ని ప్రాంతాలు వీధి దీపాలకు నోచుకోనివి కూడా ఉన్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను సదరు సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతోంది. ఆనాఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. కానీ అధికారులు ఏ కారణం చేతనో పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. రాత్రిపూట ఆన్ చేసి పగలు ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో నగర పంచాయతీకి వందలాది రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించడం భారంగా మారు తోంది. పగలు వీధిదీపాలు వెలుగుతుండడాన్ని సదరు సిబ్బంది దృష్టికి తెస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌ను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

లేఅవుట్‌లో రోడ్లకు మరమ్మత్తులు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక జగనన్న కాలనీ లే అవుట్‌లో టిడ్కో భారీ వాహనాల రాకపోకల కారణంగా దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్ ఆదేశానుసారం టిడ్కో సారధ్యంలోఈ మేరకు మరమ్మత్తు పనులు చేపట్టారు. సమీప భవిష్యత్ లో రోడ్లు దెబ్బతిన కుండా వేస్టు బెచ్చుతో చదును చేసి వాటిపై గ్రావెల్ వినియోగిస్తున్నారు. ఈ పనులు పూర్తి అయిన పిదప ఇళ్ల నిర్మా ణాలకు సంబందించిన సామాగ్రి చేరవేసేందుకు అనువుగా ఉండ నుంది. గురువారం ఈ పనులను కమీషనర్ జగన్నాథ్ పరిశీలించారు.

జగన్ ప్రగతి నిరోధకుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ ప్రగతి నిరోధకుడని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన శనగ్రహం అన్నారు. కడప - రాయచోటి - మదన పల్లి - బెంగులూరు నూతన బ్రాడ్ గేజ్ పనులు నిలిచి పోవడం ఇందుకు చక్కటి వుదాహరణ. అన్నారు. ఈ రైల్వే ప్రాజెక్ట్ రాయలసీమ సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం నిధులు భరించే షరతుతో 2008-2009 ఆర్థిక సంవత్సరంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 268 కిలోమీటర్లకు ఇప్పటికి 21 కిలోమీటర్ల పని పూర్తి అయిందని వెల్లడించారు. 351 కోట్ల రూపాయలు ఖర్చుపెట్ట డం జరిగిందన్నారు. జగన్ ముఖ్య మంత్రి అయ్యాక రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపి వేసిందన్నారు. సొంత జిల్లాకు,సొంత నియోజక వర్గానికి న్యాయం చేయని జగన్ రాష్ట్రానికి ఏమీ న్యాయం చేస్తాడని ప్రశ్రించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఆ రోజులు కూడా అతి దగ్గరలోనే ఉన్నాయని తులసిరెడ్డి వెల్లడించారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ నందు గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించకొని విద్యార్థులకు నంబర్ మానియ పేరుతో నంబర్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏజీయమ్ రాజు, ఆర్ఐ కిరణ్ కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు నంబర్ మానియా ప్రోగ్రాన్ని తిలకించి నంబర్ మాని యా యొక్క విశిష్టత, రామానుజన్ యొక్క గొప్పతనం గురించి ఆయన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యా యులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సగిలేరుకు పంపిన విద్యార్థులను యధావిధిగా వెనక్కి పంపాలి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండలంలోని గురుకుల పాఠశాలలో ఇంటర్‌మీడియట్ విద్యార్థులను సగిలేరుకు పంపిన విద్యార్థులను తిరిగి వెనక్కి తేవాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో డీసీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్. జిల్లా కమిటి సభ్యులు ఎద్దు రాహుల్‌లు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే విద్యార్థులను సగిలేరు గురుకుల పాఠశాలకు పంపడం దుర్మార్గం అని, అక్కడ విద్యార్థులు భయాందోళనకు గురౌతు న్నారని అన్నారు. కలెక్టర్ స్పందిస్తే కానీ ఈ సమస్య పరిష్కారం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, అల్లూరి సందీఫ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ పిజి కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 135 వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణిత విభాగం అధ్యక్షులు టి. ప్రవల్లిక మాట్లాడుతూ "గణితం అన్ని శాస్త్రాలకు తల్లి లాంటిది" అన్నారు. కళాశాల ఐక్యూ ఏ సి కో-ఆర్డినేటర్ గణిత శాస్త్ర అధ్యాపకులు డా.జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ "అనంతం తెలిసిన వ్యక్తి" శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. క్విజ్ పరీక్షలో విజేత విద్యార్థులకు కళాశాల ప్రధానాచార్యులు సి.వి. రాజగోపాల రెడ్డి బహుమతులు ప్రదానం చేస్తూ అభినందించారు.

మైనార్టీలపై దాడులను అరికట్టాలి

ఆర్డీఓ కార్యాలయం వద్ద ఇన్సాఫ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో రోజురోజుకు మైనార్టీలపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయన్న దానికి నిదర్శనం నరసరావుపేటలో ఇబ్రహీంను హత్య చేయడమే నిదర్శనమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కడప సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసీ బాదుల్లా, నగర కార్యదర్శి ఎస్. మైనుద్దీన్, టిడిపి కడప నియోజకవర్గ ఇంచార్జి అమీర్ బాబు, ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరిలు మాట్లాడుతూ నరసరావుపేటలో ఇబ్రహీంను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంజుమన్ కమిటీ స్థలంలో మసీదు నిర్మించకుండా కేవలం కాంప్లెక్స్ మాత్రమే నిర్మించేందుకు సరికాదని కోర్టులో రిట్టివేగా స్థానిక వైసిపి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనుచరులు ఒక ప్రక్క పోలీసులతో ఒత్తిడి తెస్తూనే మరో ప్రక్క చర్చలకు పిలిపించి హత్యగావించడం దారుణమైన సంఘటనని దీనిని అందరూ ఖండిం చాలన్నారు. రాష్ట్రంలో మైనార్టీల పైన దాడులు అరికట్టడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.గౌస్, ఆర్.బాబు, నగర అధ్యక్షులు షాజహాన్, ఉపాధ్యక్షులు హుస్సేన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న, డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు మునయ్య, సిపిఐ కడప తాలూకా జోన్ కార్యదర్శి సావంత్ సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, నగర కార్యదర్శి సుబ్బరాయుడు, టిడిపి మైనార్టీ నాయకులు ఇమ్రాన్, జనసేన పార్టీ నాయకులు గౌస్, సలీం భాష, ఎస్డి పిఐ నాయయకులు జహీర్ ద్దీన్, ఎంఆర్ఎఫ్ మీడియా ప్రతినిధి షేక్ ఉమర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాజుద్దీన్, మౌలాలి, ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి మహిళా డాక్టర్‌ను నియమించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్య అధికారులు ఉన్న ఓపీ అంతంత మాత్రమే ఉందని ప్రజలు, రోగులు తెలుపుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి మహిళలు వెళ్లిన వైద్య అధికారులు వారి సమస్యలను అంతంత మాత్రమే ఓపీ రాస్తు న్నారని తమ సమస్యలు చెప్పుకోవాలన్న కొంత ఇబ్బంది కరంగా ఉందని గతంలో ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్యాధికారులు ఉండటంతో ఓపీ ఎక్కువగా ఉండేదని 270 ఓపీ జరిగేదని ఆరోగ్యకేంద్రంకు వెళ్లాలన్న కొంత సందేశిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పక్కనే ఉన్న పలుగురాళ్ల పల్లె ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్యాధికారి ఉండటంతో ఆమెను ఇక్కడికి బదిలీ చేయాలని ఇక్కడున్న ఒక వైద్యాధికారిని అక్కడికి పంపించే విధంగా చూడాలని ప్రజలు తెలుపుతున్నారు. జిల్లా సంబంధిత అధికారులు ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపై దృష్టి పెట్టాలని వైద్యాధికారుల పనితీరు అంతంత మాత్రంగానే ఉందని ఎవరైన పేషంట్లు పోయిన వారిని పలుకరించే బాపతి లేకపోవడం 10నుండి 20నిమిషాల్ వెయిట్ చేయమని చెప్పడం రోగులను సరిగా పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. నిన్నటి దినం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థి తను కడుపు నొప్పితో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన దాదాపు 30నిమిషాలు వేయిట్ చేపించి అధికారి ఏఎన్ఎం చేత ఇంజక్షన్ వేయించి మందులు కొన్ని ప్రైవేటు హాస్పిటల్‌కు రాపించినట్లుగా సమాచారం తెలిపింది.

చెట్లు నాటిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో గల డీసీసీ బ్యాంక్ నందు ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ (చెట్లు నాటే) కార్యక్ర మానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మొక్కలు నాటారు. చెట్లు నాటుదాం-పచ్చ దనాన్ని పెంచుదాం అని ఆయన అన్నారు. మొక్కలు లేకపోతే మన మనుగడ అసాధ్యం అన్నారు. ఇంటికి ఒక చెట్టు, మనిషికి ఒక మొక్క నాటి స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందాం అన్నారు. ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీ రాణి మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షిత: అని ప్రతి ఒక్కరు తప్పకుండా చెట్లను నాటాలని అన్నారు. చెట్లు మనకు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, వైకాపా నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, జింకా విజయలక్ష్మి, మల్లెల రాజారాంరెడ్డి, కామిశెట్టిబాబు, కోనేటి సునంద, డీసీసీ బ్యాంక్ సీఈఓ రాజేంద్రకుమార్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

రబీ పంటలకు ఈ క్రాప్ చేయించుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలం బోనాల గ్రామంలో గురువారం రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రబీలో శనగ, ప్రొద్దుతిరు గుడు, ధనియాలు తదితర పంటలను రైతుల సాగు చేశారన్నారు. సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారికి శనగలు ఇవ్వాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన రైతులు ప్రస్తుతం ఈ క్రాప్ చేసుకోవాల్సి ఉందన్నారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని, లేదంటే ఇన్‌పుట్ సబ్సిడీ, మద్దతు ధర, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు.

చలో కమలాపురంను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చెన్నూరు : ఛలో కమలాపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. గురు వారం ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల తర్వాత కమలాపురం నియోజకవర్గానికి రానున్న తరుణంలో ముఖ్యమంత్రికి వైసీపీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు, భారీ ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలకాలన్నారు. కమలాపురం నియోజకవర్గం 9 వందల 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మండలానికి రూ.30 కోట్లు . దీంతో మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కైలాసగిరి కోన నుండి సిద్ధవటం వరకు రోడ్డు నిర్మాణం, అదేవిధంగా బలసింగాయపల్లి, బీటీ రోడ్డు, నిర్మాణంతో పాటు, మరిన్ని అభివృద్ధి నిధులు కేటాయించేందుకు మండల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే రవిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కాబట్టి చలో కమలాపురం కార్యక్రమాన్ని మండల ప్రజలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జిఎన్ భాస్కర్ రెడ్డి, వైసీపీ కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ భాషలు, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, రామనపల్లి ఉపసర్పంచ్ పుత్త వేణుగోపాల్ రెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి, అబ్దుల్‌రబ్, టిఎన్ చంద్రరెడ్డి, ఎస్టి సెల్ మండల కన్వీనర్ సురతాని శ్రీనివాసులు, రామాంజనేయులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అట్లూరు సమస్యలను పరిష్కరిస్తాం: టీడీపీ

విశాలాంధ్ర- అట్లూరు: టీడీపీ అధికారంలోకి రాగానే అట్లూరు మండల ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, సోమశిల ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు తప్పక కృషి చేస్తానని బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు రితీష్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం పేరిట మండలంలోని మన్యంవారిపల్లె, మాడపూరు, అట్లూరు, కుంభగిరి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడప గడప వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి బాసటగా నిలవాలని ఆయన మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ముందుగా యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డి రాకను పురస్కరించుకొని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచాపేలుస్తూ పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఆయన వెళ్లే దారి వెంట ప్రజలు కేరింతలు కొడుతూ ర్యాలీ ముందు వరుసలో యువనాయకుడు నడవగా నాయకులు, కార్యకర్తలు ఆయనను అనుసరించారు.తేనేటి విందు ఇచ్చేందుకు పార్టీ శ్రేణులు పోటీ పడ్డారు. అనంతరం యువ నాయకుడిని పూలమాలలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు పి.మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమరనాథరెడ్డి,మహేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, బజయ్య, బద్వేల్‌ఎస్సీ సెల్ అధ్యక్షులు రిషికేశవ, బోవిళ్ల నరసారెడ్డి, నరసింహారెడ్డి, జయకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, చిలిపికృష్ణారెడ్డి, తప్పెట గంగిరెడ్డి, పెద్దరామసుబ్బారెడ్డి, పాలకొండు రామచంద్రారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలల్లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లెలో గురువారం మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలల్లో చైతన్య విద్యార్థులు ప్రతిభ చూపి ద్వితీ య స్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి జగన్ జన్మదినం పురస్కరించుకుని ఈ పోటీలను ఏర్పాటు చేశారు. విజేతల పేర్లను ఆ పాఠశాల కరస్పాం డెంటు చక్రపాణిరెడ్డి వెల్లడించారు. వి యువసింహ, ఎస్ పుల్లారెడ్డి , పి కిరణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , కే హేమంత్ రెడ్డి, కేజీ చరణ్ సాయి, టీ హిమతేజ , వై కిషోర్ కుమార్ రెడ్డి , ఎస్ అహ్మద్ , సంతోష్ , అక్రమ్‌లు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు ఎంపీపీ గాయత్రి, వైసీపీ మండల కన్వీనరు కల్లూరు చంద్ర ఓబులరెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను చక్రపాణిరెడ్డి అభినందించారు.

చెరువు కాదు... ఇది సీసీ రోడ్డే

విశాలాంధ్ర-సిద్దవటం : ఇదేదో చెరువు అనుకుంటే భ్రమలో పడ్డట్లే..ఇది సిద్ధవటం గ్రామపంచాయితీలోని ఆకులవీధిలోని సీసీ రోడ్డు పరిస్థితి. వర్షం పడితే చాలు నీళ్లన్నీ ఇక్కడ నిలబడాల్సిందే.. చెరువును తలపించాల్సిందే.. అంటున్నారు స్థానికులు. నిలువ ఉన్న నీరు దుర్వాసనను వెదజల్లుతున్నాయి. నిల్వ ఉన్న మురికి నీటిలో దోమలు లార్వాను ఉత్పత్తి చేసి జ్వరాలు సోకే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి మురికి నీటిని తొలగించడంతో పాటుగా నీరు నిల్వ ఉండకుండా శాస్విత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్‌ను వివరణ కోరగా నీరు నిల్వవుండకుండా చర్యలు చేపడతామన్నారు.

రామాపురంలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని రామా పురం గ్రామంలో గడప గడప కార్యక్రమం మాజీ సర్పంచ్ యాకోబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజిక వర్గంలోని రామాపురం గ్రామ వాస్తవ్యులు యాకోబు ఎంతో అత్యధిక ఆత్మీయులు అని పేర్కొన్నారు. రామా పురం గ్రామంలో ఉండే ప్రతి ఇంటికి క్రిస్మస్ కానుకగా యాకోబ్ ఆధ్వర్యంలో రూ.4వేలు నగదు పంపిణి చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రజలకు మౌళిక వసతులను కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెలుతున్నామని, ప్రభుత్వం కూడ ఆ మేరకు గ్రామీణ ప్రాంతా అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వైస్‌చైర్మెన్ జ్యేష్టాధి శారద, ఎంపీపీ శేఖర్‌యాదవ్, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, శౌరి సుభాష్‌రెడ్డి, కల్లూరు నాగేంద్రా రెడ్డి, కామిశెట్టి బాబు, కామిశెట్టి కృష్ణమూర్తి, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ సుధాకర్ రెడ్డి, దోరసానిపల్లె సర్పంచ్ మునివర, సుధాకర్‌రెడ్డి, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లోవిద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వల్లూరు : భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ శాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కమలాపురం ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల యందు మానవ విలువలో పెంపొందిం చుటకు ఉన్నత పాఠశాల స్థాయి కాలేజి స్థాయి విద్యార్థులకు వేరువేరు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు భగవాన్ శ్రీ సత్యసాయి మేమంటూ ఇచ్చారు. ఇందులో కమలాపురం ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు డి.సాగర్, సి.అంకిత, సి.శివ హరిత, పి.మౌనిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భం గా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.బాల మైసూరారెడ్డి, ప్రిన్సిపల్ కే.అనంతరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఉచిత దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాప కులు డాక్టర్. గీత, తోమస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్ ప్రసాద్ రెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు ఆర్.సి.ఎం. చర్చి వరికుంట్ల ఆర్సి.ఎం. చర్చి ఆమగంపల్లె, బాలమ్మ సత్రం వృద్ధాశ్రమం, టీబీ శానిటోరియం ఆర్.సి.యం ప్రాథమిక పాఠశాలలైన గంగనపల్లె, కొండరాజు పల్లెల్లో చదువుతున్న బాల బాలికలు, వృద్ధులు మొత్తంగా కలిపి 581 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్. ఫాదర్. జయరాజు రెవరెండ్. ఫాదర్.దేవ రాజు, సీ.ఎం.సీ. సిస్టర్స్ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఆర్టీపీపీ సీఈకి భూపేష్ వినతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఆర్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిశ్రమ సీఈ మురళీ కృష్ణకు జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. 11వ జీవో నెంబరు కింద పనిచేస్తున్న 140 మంది కాంట్రాక్టు కార్మికులకు ఆ జీవోను రద్దు పరచి 409 జీవోను అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులం దరినీ 163 జీవో ప్రాతిపదికన రెగ్యులర్ చేయాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణానికి భూములు కోల్పోయిన నిర్వాసితుల కు ఖాళీగా ఉన్న జేపీఏ పోస్టులతో భర్తీ చేయాలన్నారు. స్టేజ్-4లో 3సంవత్సరాలు పనిచేసిన అనంతరం తొలగించిన స్వీపర్లను వెంటనే విధుల్లోకి తీసుకొని మూడేళ్ల కాలానికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరా లు పూర్తి చేసిన కాంట్రాక్టు కార్మికులకు సర్వీస్ ఇంటెన్సివ్ ఇచ్చి ఆ తదుపరి పది సంవత్సరాలు పూర్తయిన కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వలేదని వారికి కూడా సర్వీస్ ఇంటెన్సివ్ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఆయన వినతి చేశారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



డీసీసీ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డీసీసీ బ్యాంక్ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం డీసీసీ బ్యాంక్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ఆప్కాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిమెంట్ బెంచీలను ఆయన ప్రజలకు అందుబాటులో తెచ్చారు. ఈ సంధర్భంగా ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, రాజారాంరెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాబ్ ఆధ్వర్యంలో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డీసీసీ బ్యాంక్ అనేది ప్రధానంగా రైతులు, ప్రజలు పేదల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిందన్నారు. బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి రాజారాంరెడ్డిలు మాట్లాడుతూ ఆప్కాబ్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఆప్కాబ్ ఆధ్వర్యంలో 32బెంచీలను రూ.1లక్ష వ్యయంతో ఏర్పాటుచేశామని, అలాగే ఇటీవల వైఎస్సార్ స్పోర్ట్స్ విధ్యార్థులకు యూని ఫాం అందించామన్నారు. అలాగే గుంటూరు వైద్య కళాశాలలో చదివే మెరిట్ విధ్యర్థులకు ప్రోత్సాహక బహు మతులు అందించామని తెలిపారు. కడప డీసీసీ బ్యాంక్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తున్నామని, వచ్చే ఏడాది ఏప్రిల్ కల్లా రూ.1కోటి ఆదాయాన్ని చూపించాలన్నదే లక్ష్యంగా సిబ్బందితో పనిచేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజేంద్రప్రసాద్, లింగాపురం ఆంధ్రప్రగతి రైతు సేవా సంఘం అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, జింకా విజయలక్ష్మి, కోనేటి సునంద, జడ్పీటీసీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-చాపాడు : మండలంలోని లక్ష్మీపేట గ్రామం వద్ద ఎన్ఆర్ఐ. నాటా సభ్యులు ద్వార్శల కొండారెడ్డి రూ.4లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్ను బుధ వారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అలరామిరెడ్డి మాట్లాడుతూ నాటా తరపున స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. ఆర్థిక సాయం చేసిన కొండారెడ్డి తండ్రిని నాటా సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, గ్రామ సర్పంచ్ శ్రీవిద్య, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్రెడ్డి. నారాయణరెడ్డి, వీరారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శాంతరాజు, జయరాజు, చంద్రమోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం

విశాలాంధ్ర-దువ్వూరు : రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సీఎం జగన్ జన్మదినం పురస్కరించుకుని దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో బుధవారం జగనన్న కాలనీని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారుడు తిరుపాల్రెడ్డితో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ... గుడిపాడు గ్రామంలో సెంటు రూ.2లక్షలకు పైగా విలువ చేసే స్థలాన్ని ప్రభుత్వం 54 మంది 1.50 సెం టు చొప్పున స్థలం ఇచ్చి పక్కా గృహాలను మం జూరు చేసిందన్నారు. సగం మంది సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఇళ్లలో చేరారన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-ఖాజీపేట : సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని శివపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పురాతన శివాలయానికి ధ్వజ స్తంభం ఏర్పాటుకు, ఆలయ జీర్ణోద్ధరణకు రాచమల్లు రవిశంకర్ రెడ్డి రూ.2 లక్షలు గ్రామ పెద్దలకు అందజేశారు. అనంతరం శివపురం, భీమలింగాయపల్లె. చౌటపల్లె, అన్నలూరు గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, సర్పంచ్లు కొండా భాస్కర్రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బండి నాగేం ద్రబాబు, గౌస్‌లాజం, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, మాబు హుస్సేన్ పాల్గొన్నారు.

సాగులో తెగుళ్ల నివారణకు శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-ముద్దనూరు : ప్రస్తుతం సాగులో వున్న శనగ, పత్తి, మినుము పంటలకు ఆశించిన తెగుళ్ల నివారణపై రైతులు శ్రద్ధ వహించాలని డాట్ సెంటర్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ మురళీకృష్ణ, కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్యలు సూచించారు. బుధవారం మండలం లోని రాజుల గురువాయిపల్లె, పెనికలపాడు, తిమ్మాపురం గ్రామాల్లో తెగులు సోకిన పంటలను వారు పరిశీలించారు. మినుములో ఎక్కువగా తెల్లదోమ, పచ్చదోమ, మారుకా మచ్చల పురుగు ఉధృతి ఉంద న్నారు. శనగలో వేరుకుళ్ళ తెగులు, పత్తి పంటలో గులాబి రంగు పురుగు ఉధృతి వుందని వాటి నివారణను సూచనలు ఇచ్చారు. వ్యవసాయ శాస్త్రవే త్తలు, అధికారులు సూచించిన మందులను వాడాలన్నారు.

పోలీసుస్టేషన్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర-సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని బుధవారం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీఈ మురళీకృష్ణ, ఈఈ నిర్మల్ కుమార్‌లు ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని తొలగించి నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతో ఆ స్థల పరిశీలనకు వారు వచ్చారు. ఇక్కడ ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని త్వరలోనే వేరే ప్రాంతానికి మార్పు చేసి నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని వారు తెలిపారు.

గృహ లబ్దిదారుల్లో అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి కలమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గృహాలు మంజూరైన లబ్దిదారులు కొం దరు వాటి నిర్మాణాల పట్ల అనాసక్తి చూపుతున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి సాంబశివారెడ్డి నేతృత్వంలో యంత్రాంగం అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి మంజూరైన గృహాల నిర్మాణం పనులు చేపట్టాలని వారిలో చైతన్యం తెచ్చేప్రయత్నం చేశారు. గృహ నిర్మాణం పనులు పూర్తి కావడం ద్వారా సొంతింటి కల సాకారం చేసుకోవాలని వారు వివరించడం గమనార్హం. కార్యక్ర మంలో వీఆర్ఓ రాజశేఖర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అతిథి గృహాన్ని బాగుచేయండి : సీపీఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని రోడ్లు భవనాల శాఖకు చెందిన అతిథి గృహం శిథిలావస్తకు చేరుకోవడంతో పాటు వర్షపునీరు బురదగా మారి దుర్వాసన వెదజల్లుతోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి గుర్తు చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా అతిథి గృహం పరిస్థితి అధ్వాన్నంగా మారిన వైనంపై తాము అనేక మార్లు సంబందిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. నీటి నిల్వ కారణంగా ఇక్కడి వేపచెట్లు పూర్తిగా ఎండిపోయిన విషయాన్ని ఆయన వివరించారు. తక్షణం చర్యలు చేపట్టి అతిథి గృహాన్ని వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.

సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేద్దామని వైసీపీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంతో సుందరంగా పులివెందులలో అత్యాధునికంగా నిర్మించిన నూతన ఆర్ టి సి బస్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమం 24.12.2022 వ తేదీన మధ్యాహ్నం 1:00 గంటకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. తదనంతరం జరుగు బహిరంగ సభలో పులివెందుల ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ 24.12.2022 వ తేది 12:00 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకొని ఆర్ టి సి గ్యారేజ్ నందు భోజనాలు ఏర్పాటు చేశారని, , భోజనం చేసిన తర్వాత అందరూ సభాస్థలిలో కూర్చోవలసినదిగా కోరారు. ఆ మేరకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వివిధ మండలాలల్లో ఇన్‌చార్జిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు,, వివిధ హోదాలలో పని చేస్తున్న చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవ సంఘసంస్కర్తలు జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

సీఎం జగన్ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు

విశాలాంధ్ర-ఖాజీపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మైదుకూరులో సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక వనిపెంట రోడ్డులోని అంకాలమ్మ గుడిలో సీఎం వైఎస్ జగన్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ఏపీసీసీ డైరెక్టర్ డి.గంగాధర్రెడ్డి, దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డి సహా వందలాది మంది మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో శిబిరంలో రక్తదానం చేశారు. ఆనంతరం సీఎం వైఎస్ జగన్ భారీ కటౌట్‌ను ట్రాక్టర్‌లో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు. ఇరగంరెడ్డి తిరుపాల్రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రఘురామి రెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

కాపులను మోసం చేసిన సీఎం జగన్ : టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణ కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కేంద్రం కేటాయించగా ఇందులో 5 శాతం కాపులకు రిజర్వేషన్ ఇచ్చారని రాష్ట్రంలోని కాపులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి హరి ప్రసాద్ మండిపడ్డారు. గురువారం కడప నగరంలోని హరి టవర్స్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఐదు పర్సెంట్ కాపు రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని తప్పుడు ప్రచారం తో తుంగలో తొక్కారని,కాగా నిన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనే ఉంటుందని కేంద్రం తేల్చి చెప్పిందన్నారు. రాష్ట్రంలో కాపుల పైన కక్షతో జగన్ అధికారం చేపట్టిన తర్వాత కాపు రిజర్వేషన్ ని పక్కన పెట్టారన్నారు. అప్పటి టీడీపీ కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ఎలా కల్పిస్తారు అంటూ జగన్ వితండవాదం చేసారన్నారు. నిన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో జగన్ వితండవాదాన్ని కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసిదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు, సంఘ నాయకులు మిరియాల నరసింహులు, సజ్జా సాయి, గంధం మోహన్, చెన్నంశెట్టి బ్రహ్మయ్య, ఎసికే రమణయ్య, దండు రవి పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా జగనన్న వీరాభిమాని యువ ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో రిమ్స్‌లోని మెటర్నిటీ వార్డులో ఉన్న దాదాపు 150 మంది బాలింతలకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిధులుగా వైసీపీ యువ నాయకులు అహ్మద్ బాషా, ఏపీటీపీసీఏ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్. షరీఫ్ ఖాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ తౌహిద్‌ఖాన్ మిత్ర బృందం ఎస్ఆర్పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రదీప్, కలీమ్, ఇలియాస్, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు విష్ణు, ఆడిటర్ శివ, విజయ్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగనిరతికి, సేవాతత్వానికి నిదర్శనం క్రైస్తు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్రీస్తు ప్రభువు మానవజీవితానికి పరమార్థం తెలిపేందుకు కన్య గర్భమున మనిషిగా జన్మించి ప్రపంచ ప్రజలకు గొప్ప దేవుడుగా నిలిచాడని క్రిస్మస్ పండుగ ప్రపంచ ప్రజల పండుగని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ ఇన్చార్జి అమీర్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, నగర అధ్యక్షుడు సానపరెడ్డి శివ కొండారెడ్డితో కలిసి క్రైస్తవ మతం త్యాగనిరతికి విశ్వాసాలకు సేవా తత్వతకు ఆదర్శంగా నిలిచిన మతమని కొనియాడారు. స్వాగతిస్తూ క్రిస్మస్ పండుగ వేడుకలను నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆరోగ్య మాత ఆర్.సి.యం చర్చి నందు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బాలదాసుతో కలిసి అమీర్‌బాబు చర్చి ఫాదర్లు అబ్రహం, అనిల్, సిస్టర్లు స్వప్న, ప్రమీల, లూర్దు శాలువాలు గప్పి సన్మానించారు. క్రైస్తవ మత విశ్వాసా లకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు చంద్రబాబు నాయుడని ఆమూరిబాలదాసు అన్నారు. అనంతరం చర్చి నిర్వాహకులు ఫాదర్ అబ్రహం ప్రార్థనలు నిర్వహించి విశ్వమానవాళి ఏసుప్రభు దృష్టిలో సమానులన ప్రజలు సుఖశాంతులతో జీవించాలని తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, నగర అధ్యక్షుడు సానపు రెడ్డి శివ కొండారెడ్డి, మైనారిటీ నాయకులు గగుటూరు నజీర్, ఇమ్రాన్, రెహమాన్, అజంతుల్లా, రాయల్ కరిముల్లా, నాదెల దస్తగిరి, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు నబి కోటు శ్రీనివాసులు, కొమ్మలపాటి సుబ్బరాయు డు, జయశేఖర్, కొండాసుబ్బయ్య, మేకల వెంకటేష్ యాదవ్, మురికినాటి సునీత, రామాంజనేయులు, ప్రేమ కుమార్, చర్చి నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా మ్యాథమాటిక్స్ డే సంబరాలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జయంతి సంధర్భంగా పట్టణంలోని స్థానిక గీతాంజలి హైస్కూల్ నందు నేషనల్ మాథ మాటిక్స్ డే ని విద్యార్థుల చేత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులే స్వయంగా దాదాపు 230కి పైగా తయారుచేసిన గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జి.రాజ గోపాల్ రెడ్డి, డిప్యూటీ ఈఓ నరసింహారెడ్డి, స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేష్ మ్యాథమాటిక్స్ ఫోరం మరియు కుస్మా సెక్రటరీ బి.బాల సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. విధ్యార్థులు ప్రదర్శించిన నమూనాలను మెచ్చుకొని, ఈ ప్రదర్శనల ద్వారా గణితశాస్త్రం పై ఆసక్తి కలిగేలా విధ్యార్థులను ప్రోత్సహిస్తూ విధ్యార్థులను గణిత బాల మేధావులుగా తయారు కావాలని కొనిఆడారు. ఇందులో కొలతలు, భిన్నాలు, సరిసంఖ్యలు, వాటి రకాలు, 2డి, 3డి ఆకారాలు వాటి నమూనాలను మొదలైన వాటి ప్రదర్శించి తల్లిదండ్రుల మన్ననలను పొందారు.

వివేకానందలో గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని బ్రాహ్మణ పల్లె వెళ్లే మార్గంలో గల స్వామి వివేకానంద పాఠశాలలో గురువారం శ్రీరామానుజన్ 125వ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ వసీం, గీతలు ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆకృతులను వారు సందర్శించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన రామానుజన్ సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు. ఈ నేపధ్యంలో భారత ప్రభుత్వం 1962లో ఆయన 75వ జన్మదినం రోజున, సంఖ్యాశాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. 2012లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గణిత మేధావి రామానుజన్ పుట్టినరోజును నేషనల్ మ్యాథమెటిక్స్ డే ప్రకటించారని తెలిపారు. 2014న భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు.

ఇష్టానుసారంగా తవ్వకాలు - ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటా పురం పాతరోడ్డులో ఇష్టానుసారంగా తవ్వకా లు చేపట్టడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంత ప్రజలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా గైడ్ లెన్స్ లేకుండా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నీటిపైపులైన్ కోసం గుంతలు తీశారన్నారు. జెసీబీని వినియోగించడంతో ఇళ్ల ముందున్న కొళాయి కనెక్షన్లు తెగిపోయాయన్నారు. దీంతో ఇంటిలో నుంచి నీరు బయటకు వెళుతోందన్నారు. ఇంజనీర్ లేకపోవడంతో. ఇష్టానుసారంగా పనిని ముగించుకొని సంబం ధిత కాంట్రాక్టర్లు వెళ్లారన్నారు. నీటితో మూడు రోజులుగా మంచినీటి కోసం అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా పనులు చేయడంతో అవి ఉంటాయో ఊడిపోతాయో తెలియక అయోమయానికి గురవుతున్నట్లు వారు వాపోతున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొళాయి కనెక్షన్లను పునరుద్ధరించాలని వారు కోరారు.

బిఎఫ్7 వేరియంట్ పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కరోనా తరహాలో బిఎఫ్7 వేరియంట్ వ్యాప్తి చెందు తున్న నేపథ్యంలో ఎర్రగుంట్ల ప్రాంత ప్రజలు కరోనా నిబంధనలను పాటించడం ద్వారా వేరియంట్ బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు జ్యోత్స్న, హెల్త్ సూపర్‌వైజర్ ఓబులేసు సూచించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్, ఒడిశ రాష్ట్రాలలో ఈ వేరియంట్‌ను గుర్తించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. జిల్లా వైద్యశాఖ ఆదేశానుసారం ప్రజలు మాస్కులు వినియోగిస్తూ భౌతికదూరం పాటిస్తూ వేరియంట్‌కు దూరం కావాలని వారు గుర్తుచేశారు. నిబంధనలను పాటించడం ద్వారా వేరియంట్ వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.

వైసీపీ పాలనలో మైనార్టీల ప్రాణాలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైకాపా ప్రభుత్వ పాలనలో మైనార్టీల ప్రాణాలకు రక్షణ కరువైందని అందుకు నిదర్శనం నరసరావుపేటలో ఇబ్రహీంను హత్య చేయడమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, నగర మైనార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్లు ఆరోపించారు. నగరంలోని ఖాదర్ ఖాన్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ అంజుమన్ కమిటీ స్థలంలో మసీదు నిర్మించకుండా కేవలం కాంప్లెక్స్ నిర్మించడం సరికాదని కోర్టులో రిట్టు వేయడంతోనే వైకాపా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనుచరులు చర్చల పేరుతో పిలిపించి హత్య చేయడం మైనార్టీలు జీర్ణించుకోలేని సంఘటన అని మండిపడ్డారు. హత్యా రాజకీయాలతో ఎదగాలన్న దుర్బుద్ధి సరికాదన్నారు. రాష్ట్రంలో మైనార్టీల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని ఈ ప్రభుత్వం మైనార్టీలకు రక్షణ కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రాబోవు ఎన్నికల్లో మైనార్టీలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతారని వారు హెచ్చరించారు.

చొప్ప గంగిరెడ్డికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : విద్యా రంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా మలేషియా దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకైనా సెయిం ట్ మదర్ తెరిసా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించి మొదటి సారిగా కడప అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసిన సందర్భంగా డాక్టర్ చొప్ప గంగిరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చొప్ప గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల తనిఖీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప పట్టణంలో ఉన్న శాఖ గ్రంథాలయాలను, పుస్తక నిక్షిప్త కేంద్రాలను జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ యల్. ఉషారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో పుస్తక నిక్షిప్త కేంద్రాలు కడప ఐటిఐలొ ఉన్న ఓపెన్ స్కూల్‌లొ నిర్వహిస్తున్న పుస్తక నిక్షిప్త కేంద్రం, తిలక్ నగర్, మృత్యుంజయకుంట, కొండాయపల్లి, నబీకోటలొ ఉన్న పుస్తక నిక్షిప్త కేంద్రాలను తనిఖీ చేశారు. పుస్తక నిక్షిప్త కేంద్రాల నిర్వాహ కుల పట్ల చైర్‌పర్సన్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, నెలకు రెండు పర్యాయాలు పుస్తకాలను సంబంధిత గ్రంథాలయాల నుండి తీసుకువెళ్లాలని, అట్లు నిర్వహించని యెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ ఓంశాంతి నగర్‌జలొ వున్నా మహిళా గ్రంథాలయంను, బాల బాలికల గంధాలయం, చిన్న చౌక్ లైబ్రరీలను తనిఖీ చేశారు. లైబ్రేరియన్‌లు సమయపాలన పాటించాలని, లైబ్రరీకి వచ్చే పాఠకుల సంఖ్యా తొ పాటు ధరావత్తు దారులను ఎక్కువ మందిని చేర్పించాలని, పాఠశాలకు వెళ్లి టీచర్స్ తొ మాట్లాడి విద్యార్థులను ప్రతీ రొజూ లైబ్రరీకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి ఎస్.అమీరుద్దీన్ వున్నారు.

గజ్జెల నరసారెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకల సందర్భంగా అట్లూరు గ్రామానికి చెందిన వైసీపీ మండల యువ నాయకుడు గజ్జెల నరసారెడ్డి కువైట్‌లో ఎన్ఆర్ఐ తరపున వైసీపీ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే బద్వేల్ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా.సుధ, ఫుడ్‌కమీషన్ రాష్ట్ర చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రమణారెడ్డి ఆదే శాల మేరకు కువైట్ ఎన్ఆర్ఐ తరపున పార్టీ అభిమానులు, బంధు వులతో పార్టీని బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ జెండాలు మోస్తూ పార్టీ పరంగా ఏ ఒక్క పదవి ఆశించకుండా ఉన్నానన్నారు.

అథ్లెటిక్ పోటీలలో వేదవ్యాస విధ్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్ట ణంలోని నెహ్రూ రోడ్డులో గల వేద వ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థి నులు ఈనెల 20, 21వ తేదీలలో యోగివేమన యూనివర్సిటీలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ యల్.నాగేశ్వర రెడ్డి తెలిపారు. తమ కళాశాలకు చెందిన విధ్యార్ధినిలు మహిళల 100 మీటర్ల పరుగు పందెంలో వి.నాగనవీణ సిల్వర్ మెడల్(రెండవ స్థానం)సౌత్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీకి ఎంపిక అయిందని, అలాగే మహిళల 4-100 మీటర్ల పరుగు పందెంలో వి.నాగనవీన, సి.హరిచందన, వి.శిరీ షా, ధనలక్ష్మిలు సిల్వర్ మెడల్ (రెండవ స్థాణంలో) నిలిచారని అన్నారు. విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విధ్యార్థులను కళాశాల ప్రెసి డెంట్ సుదర్శన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.నాగరాజు, రామలక్ష్మిరెడ్డి, యాసీన్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

శ్రీ గుంటి లక్ష్మన్న నిత్యపూజ భూలింగేశ్వరస్వామి దేవాలయం

కర్నపాపయ్యగారి పల్లె గ్రామం, లింగాల మండలం, కడపజిల్లా

e-Procurement Tender

NIT No. Q/COE/537/2022 Dt. 30.08.2022

దేవాలయ పున:నిర్మాణము కొరకు ఇ- ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https:// tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు

ధర్మకర్త

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

మిట్స్‌లో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు జాతీయ గణిత దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ దినము న మనం మన దేశంలో అద్భుతమైన మేధావి శ్రీనివాస రామానుజన్ ను గుర్తుచేసుకొనే రోజు అని అన్నారు. అత్యంత చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ మ్యాథ్య జీనియస్‌గా పేరుపొందారు అనిఅన్నారు. విభాగాదిపతి డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రత్యేక దినోత్సవం నాడు విద్యార్థుల కు గణితం యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకోవాలని అన్నారు. వినూత్న ఆలోచన ద్వారా నూతన ఆవిష్కరణలు వస్తాయని, సమాజానికి ఉపయోగ పడే నూతన ఆవిష్కరణలకు నాంది అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో చీఫ్ సైటిస్ట్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, అసోసియేట్ డీన్ ఆరిడి డాక్టర్ తులసీరామ్ నాయుడు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు -ఇదీ ప్రభుత్వం తీరు

ఇదేం ఖర్మ రాష్ట్రానికి పీలేరులో టీడీపీ జాతీయ నేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు : రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు,ఇసుక దోపిడీలు, భూ కబ్జాలు ప్రశ్నిస్తే కేసులు,ఇదేనా వైసీపీ ప్రభుత్వఅజెండా అని,ప్రభుత్వం చేస్తున్న మోసాలపై వైకాపా పాలక పక్షంపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియో జకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం పీలేరులో 20వ రోజుకడపరోడ్డు,ఎస్ కెడినగర్, జండా మాను వీధిలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅడ పడుచులపై అఘా యిత్యాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్ర భాగాన నిలిచిందని మహిళలపై జరుగుతున్న దాడులు,ఆత్మ గౌరవం భంగం కలిగించే ఉదంతాల్లో ఉత్తరప్రదేశ్, బీహార్ కు మించిందని అన్నారు. రాష్ట్రంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల్లో స్పందన వస్తున్నట్లు అన్నారు. ఊహించని విధంగా ప్రభుత్వంపై వ్యతిరేకంగా తమ బాధలను వెళ్ల గక్కుతున్నారని కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.పాదయాత్ర లో జగన్మోహన్ రెడ్డి ముద్దులు పెట్టి, తలలు నిమిరిన తీరు చూసి తమ బతుకులు బాగు పడతాయని నమ్మి ఓట్లు వేసి గెలి పించామని తమ గోడు వెళ్ళ బోసు కొంటు న్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,నల్లారి అభి మానులు పెద్దయెత్తున పాల్గొని కార్యక్రమాల్ని జయప్రదం చేశారు.

దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

మండల దివ్యాంగుల అధ్యక్షులు రెడ్డి బాషా

విశాలాంధ్ర-కెవిపల్లి: దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల దివ్యాంగుల అధ్యక్షులు రెడ్డి బాషా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు, వితంతువులకు, దివ్యంగులకు పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నారని తెలిపారు.అయితే దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్న 3000లకుకాస్త పెంచి ముఖ్యమంత్రి ఆదుకోవాలని తెలిపారు. అదేవిదంగా ,బస్సు, రైలు చార్జీలలో ఉచితంగా పాసులు ఇవ్వాలని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని మూడుచక్రాల బ్యాటరి వాహనాలు అందించాలని గుర్తింపుకార్డులు, ప్రమాధభీమ ఇన్సూరెన్సు సదుపాయాలు కల్పించాలని, జగనన్న కాలనిలో ఇండ్లు కేటాయించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డిభాషా, కార్యదర్శికిష్టయ్య, ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, కోశాధికారి, కుమారి, వికలాంగులు చిన్నరెడ్డి పాల్గోన్నారు.

ఎమ్మెల్యే పిఎ అని చలామణి:పోలీసు కేసు నమోదు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :చేసిన పుంగనూరు శేషు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మదనపల్లి టూ టౌన్ ఎస్ఐ జి చంద్రమోహన్ పేర్కొన్నారు.మదనపల్లి పట్టణం నీరు గట్టు వారు పల్లి చౌడేశ్వరి నగర్ కు చెందిన భోజనపు జయ నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.మదనపల్లి పట్టణం రామారావు కాలనీకి చెందిన పుంగనూరు శేషాద్రి అలియాస్ శేషు అను వ్యక్తి పరిచయమై నేను మదనపల్లి ఎమ్మెల్యే వద్ద పిఏ గా పని చేస్తాను అని మీకు బికే పల్లెలో గానీమీకు బికే పల్లెలో గానీ వైయస్సార్ నగర్‌లో కానీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాను అని చెప్పి ఫోన్‌పే ద్వారా 40,000 రూపాయలు నగదు మిగిలిన డబ్బులు98.000 మొత్తం 1.38.000/వేల రూపాయలు.అతనికి ఇచ్చినామని తరువాత విచారించగా పుంగనూరు శేషాద్రి మోసగాడని అతను ఎమ్మెల్యే దగ్గర పిఏ కాదని అతని వద్ద ఎలాంటి ఇంటి జాగాలు లేవని విచారించుకోగా తెలిసినది. తిరిగి డబ్బులు ఇవ్వమని అడగగా నేను ఇవ్వను నీ చేతనైంది చేసుకో అని చెప్పినాడని సదరు జయనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియచేశారు ఎవరైనా ఎంపీ మరియు ఎమ్మెల్యేల పిఏలుమని చెప్పి డబ్బులు అడిగిన డబ్బులు ఇవ్వరాదని. ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్పే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలియజేశారు

దేశం గర్వించదగ్గ మేధావి శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర-నందలూరు : దేశం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మౌనిక పేర్కొన్నారు. గురువారం శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే గణిత దినోత్సవాన్ని జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరు అని అన్నారు. మన దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి, గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలను గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితంపై నృత్య ప్రదర్శనలు,ఎగ్జిబిషన్, నాటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏటీపీ అపర్ణ, ఉపాధ్యాయులు భ్రమరాంబ, గీత, శ్రావణి, ధనుంజయమ్మ, సుమిత్ర, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోడూరు స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆపాలి:బిజెపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రైల్వే కోడూరు రైల్వేస్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఆపాలని కిసాన్ మోర్చా ఆర్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలబడక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైళ్ళ ప్రయాణికులు రేణిగుంట, రాజంపేట, ఓబులవారిపల్లి స్టేషన్లలో దిగి రావాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్ళు నిలపడం వలన రైల్వేకి ఆదాయం పెరుగుతుందన్నారు. రైల్వే కోడూరు, మంగంపేట వలన రైల్వే కి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఇంత ఆదాయం వస్తున్నప్పటికీ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలపకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత రైల్వేఅధికారులు స్పందించి ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపాలని కోరారు. ఎక్స్ ప్రెస్ రైలు నిలబెట్టకపోతే రైల్వే ప్రయాణికులకు అండగా నిలబడి శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బత్తల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రాజు, ఆయపాటి గౌరీ కుమార్, మురళి, సుబ్రహ్మణ్యం తదితరులు రైల్వేస్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రతి విద్యార్థి తన ఇంటి వద్ద పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రిన్సిపాల్ రేఖ పేర్కొన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన పురస్కరించుకొని ఏపీ మోడల్ స్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలల్లో కొబ్బరి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణంపై దృష్టి పెట్టి ప్రగతికి తోడ్పడాలన్నారు. ఇంటి ఆవరణంలో ప్రభుత్వ స్థలాలు పాఠశాలల్లో తన వంతు మొక్కలు నాటితే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్రుద్ బేగం, సుధాకర్ సుజాత శివ శంకర్ రెడ్డి సుమియబాను, ఆసిఫా, నాగయ్య, అరుణకుమారి,శ్రీనివాసులు, మురళి నాయక్, భారతి,సుధీర్ కుమార్, రసూల్ ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న సంకల్పం:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : జన సంక్షేమమే జగన్ సంకల్పమని వైసీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం లక్కిరెడ్డిపల్లె 1, 2 సచివాలయాల పరిధిలోని బాలాజీ నగర్, ఎస్‌సి కాలనీ, గాండ్లపల్లె, కోర్ట్ ఏరియా, పాత పెట్రోల్ బంక్, వైఎస్ఆర్ కాలనీ, నలంద నగర్‌లలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్యలతో కలసి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు.

జనవరి నుంచి పెన్షన్ రూ. 2750

అవ్వాతాతల ఆనందమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పెన్షన్లు ను జనవరి నుంచి రూ.2750కు పెన్షన్ పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలాజీ కాలనీలో ఇళ్లపై వెళుతున్న విద్యుత్ లైన్‌ను తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఎంఎల్‌ఏ ట్రాన్స్‌కో సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగప్రసన్న లక్ష్మి, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, శంకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాబు, మాజీ సర్పంచులు రామచంద్రయ్యా, దేవేంద్రారెడ్డి, వైసీపీ బీసీ యువ నాయకులు లల్లుయాదవ్, రవిఆచారి, మైనార్టీ నాయకులు సాహెబ్, నభి, జాకీర్, బాబ్జాన్, వాలిద్, వైసీపీ నాయకులు బసయ్య, మల్లికార్జున్, లక్ష్మీరెడ్డి,రవి, ఉద్యాన శాఖ అధికారి నాగమణి, హౌసింగ్ ఏఈ జనార్ధన్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీస్తు విలువలను ముందుకు తీసుకుపోవాలి: కలెక్టర్

ఘనంగా కలెక్టరేట్ లో క్రిస్మస్ హై-ట్రీ కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రీస్తు విలువలను ముందుకు తీసుకుపోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "క్రిస్మస్ హై-టీ " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, తదితరులు హాజరై క్యాండిల్ లైట్ వెలిగించి అలాగే క్రిస్మస్ ట్రీ లైట్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంబించి, క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పరంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగులు నింపడమే క్యాండిల్ లైట్ ఉద్దేశమన్నారు. ముందస్తుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి కృష్ణ కిషోర్, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు, పాస్టర్‌లు, చర్చి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈబీలో ఇంటిదొంగల చేతివాటం

కేసుల్లో పట్టుబడిన వాహనాల విడిభాగాలు తొలగింపు - గుట్టుచప్పుడు కాకుండా వాహనాల బదలాయింపు - నేరం వెలుగులోకి రాకుండా ఉన్నతాధికారుల ప్రయత్నాలు

విశాలాంధ్ర-మదనపల్లె : పట్టణ ఎస్ఈబీ స్టేషన్లో ఇంటిదొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల స్పేర్పార్ట్లు తొలగిస్తూ, మంచి బేరం కుదిరితే ఏకంగా వాహనాలనేమారుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఎస్ఈబీ సిబ్బంది స్టేషన్ ఆవరణలో పట్టుబడిన వాహనాల విడిభాగాలను దొంగిలిస్తుండగా సెంట్రీ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివసుదర్శన్రావు సెల్ఫోన్లో చిత్రీకరించాడు. విషయాన్ని ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లాడు. తమ మీదే పై అధికారికి ఫోన్లో ఫిర్యాదుచేస్తావా అంటూ ఎస్ఈబీ కానిస్టేబుల్ కిరణ్, సీఐ వెహికల్ డ్రైవర్ నరసింహ సెంట్రీపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచి ప్రాణభయంతో మదనపల్లె వదలి వెళ్లేలా చేసిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఈబీ పోలీస్ స్టేషన్లో జరిగిన ఇంటిదొంగల చేతివాటంపై సెంట్రీ కానిస్టేబుల్ శివసుదర్శన్రావు ఉన్నతాధికారులకు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మహిళా మోర్చాను బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మహిళా మోర్చాను బలోపేతం చేద్దామని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బాలరాజు సుభద్ర పిలుపునిచ్చారు. గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాక్ చర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడి అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకా లను తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. మహి ళలకు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో శంకర రాజు, సుబ్బారావు, చలపతి, లక్ష్మీనారాయణ, ప్రభావతి, శివరామరాజు, పార్వతమ్మ, చంగమ్మ పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



విశాలాంధ్ర -రాజంపేట: శ్రీనివాస రామానుజన్ 135 జయంతి పురస్కరించుకుని రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి మేడా చంగల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి గణితంలో మేలుకువలు తప్పనిసరిగా అవసరం అన్నారు. అనంతరం గణిత శాస్త్రం కు సంబంధించిన గణిత నమూనాలతో కూడిన ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారికి ప్రిన్సిపల్ శాలవాతో సత్కరించారు. చివరగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మధుప్రియ, జయలక్ష్మి, సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

రామానుజన్ జీవితం గణితమయం

విశాలాంధ్ర-గాలివీడు : గణితశాస్త్ర మాంత్రికుడు రామానుజన్ జీవితం గణితమయం అని కరెస్పాండెంట్ షింటో ఇమ్మానేల్, సైజు థామస్ లు పేర్కొన్నారు. గురువారం గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక రవిచంద్ర పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈసందర్భంగా గణిత శాస్త్రానికి సంభందించిన నమూనాలతో కూడిన విద్యార్థుల ప్రదర్శనలో వాస్తవ సంఖ్యలు,అంతర కోణాలు,మ్యాజిక్ చార్ట్,వేళ్ళతో త్రికోణమితి నిష్పత్తిని కనుగొనుట వంటి నమూనాలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం గణితం యొక్క గొప్పదనం, ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బినయ్ ఫ్రాంసిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామానుజన్ స్ఫూర్తితో మేధావులు కావాలి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు గణిత మేధావులుగా తయారు కావాలని సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎంవి కుమార్ పేర్కొన్నారు. గురువారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా స్కూల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో ఆర్యాభట్ట, భాస్కరాచార్యుల తరువాత భారత దేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ తన విలక్షణ అసమాన మేధా సంపత్తితో అనన్య సామాన్యమైన కృషిచేసి భారతీయ కీర్తి పతాకాన్ని దశదిశల ఎగురవేసిన మహా గణితజ్ఞుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్కాకుల రాహుల్, మ్యాథ్స్ అసిస్టెంట్ రవిప్రకాష్, రవళి, పద్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

నారాయణ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం బోస్నగర్లోని నారాయణ పాఠశాలలో భారతీయ శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ పాఠశాలల ఏజీఎం చెన్నకేశవరాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయవచ్చన్నారు. అదే విధంగా వారిలో సృజనాత్మకతను కూడా పెంపొందించవచ్చన్నారు. విద్యార్థుల యొక్క గణిత నమూనాలను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖాదర్ వలి, ఆర్ఎస్ఐ శంకర్ రెడ్డి, ఏఓ నరసింహులు, అకడమిక్ డీన్ యువరాజు, వైస్ ప్రిన్సిపల్స్ సుగుణవేణి, నందిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ గడువు పెంచండి:సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు : రేషన్ పంపిణీ గడువు పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ డిమాండ్ చేశారు.గురువారం మండలకేంద్రంలోని షాప్ నంబర్ 31,32 ను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలా1 వ తేదీ నుండి 15 వరకు పంపిణీ జరగాల్సిన బియ్యం స్టాక్ రాలేదని ఈనెల 19 వతేదీ వరకు కూడా పంపిణీ జరగకపోవడం దారుణమన్నారు. హడావుడిగా రేషన్ షాపుల్లో పంపిణీ 20 వ తేదీ ప్రారంభించి 23 వతేదీకే ముగించడం ఏంటని ప్రశ్నించారు.3 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో పెద్దఎత్తున కార్డుదారులు క్యూ కట్టి అవస్థలు పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, దీపక్, వెంకటరమణ,విజయ్ కాంత్,తదితరులు పాల్గొన్నారు.

రెడ్డమ్మ కొండ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం చెర్లోపల్లి గ్రామం రేడ్డెమ్మ దేవత దేవస్థానం సంబంధించిన హుండీల లెక్కింపు రూ.7,55,892లు. నగదు, 66 గ్రాముల బంగారు, 700 గ్రాముల వెండి వచ్చినది. చైర్మన్ నరసింహారెడ్డి తెలిపారు మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు జమ చేయడమైనది. ఈ హుం డీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయశాఖ తనిఖీ అధికారి యస్.శశి కుమార్ మదనపల్లి పర్యవేక్ష ణలో చైర్మన్ టి.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,పోలీసు, బ్యాంకు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

గడప గడప కార్యక్రమంలో చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని శెట్టి వారి పల్లి పంచాయతీలో పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి గడపగడప కార్యక్రమాన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు బడుగు బలహీన వర్గాలకు పార్టీలకు అతీతంగా అందిస్తున్న నవరత్నాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు నాయకులు చూడాలని ఇప్పటికే నవరత్నాలు ప్రతి ఇంటి తలుపు తట్టుతున్నాయన్నారు .ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ అలీ ఖాన్ నాయకులు ఎస్ వి రమణ మస్తాన్ రెడ్డి సురేంద్ర మాజీ సర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర-పీలేరు: గణిత రంగానికి విశిష్ట సేవలు అందించిన శ్రీనివాస రామానుజన్ ప్రపంచంలోనే అద్భుతమైన గణితమేధావని, ఆయన కోహినూరు వజ్రం కంటే విలువైన వ్యక్తిని గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పోతంశెట్టి రమేష్, ఏ శంకర నారాయణలు అన్నారు.శ్రీనివాస రామానుజన్ జన్మదినం అయిన డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీలేరు మెయిన్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో వారు నిత్యజీవితంలో గణిత శాస్త్ర ప్రాముఖ్యతను గణిత రంగానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్యారు ఖాన్, ఉపాధ్యాయులు దాసరి సరోజమ్మ, ఎస్ రఫీ భాష ఎస్ కళ్యాణి, రేణుకా దేవి, ఈ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్ సత్యనారాయణ, చీళ్ళ రెడ్డప్ప, శ్రీనివాసులు, ఆంజనేయులు, బేబమ్మ, లక్ష్మీ వాణి, రెడ్డి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కెవిపల్లి: శ్రీనివాస రామానుజన్ జన్మదినం ను పురస్కరించుకొని మాథ్స్ డే ని కే.వి.పల్లి మండలం లోని అన్ని యాజమాన్య పాటశాలలో ఘనంగా నిర్వహించ డం జరిగింది.మండల విద్యాశాఖ అధికారి.పి.రెడ్డి బాషా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేనీపల్లి నందు మాథ్స్ డే నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. మాథ్స్‌కి సంబంధించి క్విజ్ పోటీలు మరియు మోడల్ ఎగ్జిబిషన్ నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రెడ్డి బాషా,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి.ఉపనిత మరియు పాటశాల ఉ పాధ్యాయులు మరియు సి ఆర్ పి.లు పాల్గొనడం జరిగింది.

శివపురం మీదుగా అదనపు బస్సులు నడపాలి:సర్పంచ్

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో శివపురం గ్రామ సర్పంచ్ మరియు ప్రజలు మదనపల్లి గాలివీడు వెళ్లే బస్‌లు శివపురం మీదుగా అదనపు బస్సులు నడపాలని గతంలో వేసిన బస్‌కు కలెక్షన్ బాగా ఉందని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి అదనపు బస్సులు నడపాలి అని మదనపల్లి-2 డిపో అధికారులకు కలసి అర్జీ ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ యాజమాన్యం వారు స్కూల్ విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ఆర్టీసీ బస్సులు నడపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ నరసయ్య మబ్బాస మరియు ప్రజలు పాల్గొన్నారు

పంచాయితీలో శానిటేషన్

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపం చా యతీ ఆరవపల్లిలోని పలు వీధుల్లో సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం శానిటేషన్ పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను పంచాయితీ వహిస్తోందన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేయాలని, నీరు నిల్వ వున్న చోట రసాయనిక ద్రావణాలను చల్లాలని కోరారు. పంచాయితీలో ఎటువంటి ఇబ్బందులు కలిగినా తనను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య రహిత మొక్కలు నాటుదాం:సర్పంచ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మేజర్ గ్రామపంచాయతీ టౌన్ లో కాలుష్య రహిత మొక్కలు నాటుదాం సహకరించాలని సర్పంచి బుడిగి శివయ్య పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్గేట్ నుండి బైపాస్ సెంటర్ వరకు డివైడర్ మధ్యలోని కాలుష్య రహిత మొక్కలు నాటి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామన్నారు. టౌన్ లో సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రస్తుతంఉన్న పెద్ద చెట్లు మానవవాళికి పెను ప్రమాదమని శాస్త్రవేత్తలు నిర్ధారించిన మేరకు చెట్లను తొలగిస్తున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ రమేష్ బాబు, మండల నాగేంద్ర, రౌఫ్, ఆంజనేయులు, మండల శివయ్య, నూక మహేశ్వర్ రెడ్డి, కొప్పల శంకరయ్య, వైఎస్ కరీముల్లా, రత్తయ్య, గునిశెట్టి రమేష్, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లపై మెరుపు దాడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సంబేపల్లె మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం, నూతనగడ్డపల్లి కు దక్షిణ వైపు గాంబ్లింగ్ పై రాబడిన సమాచారం మేరకు గురువారం ఎస్సై ఎస్ఎండి షరీఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేయగా అక్కడ 14 మంది జూదం ఆడుతుండగా అందులో 12 మందిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 1,17,265/- రూపాయల నగదు డబ్బును,52 ఇస్పెటకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు ఇరువురు పారిపోయారని వారితోపాటు 14 మంది పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం మండల కేంద్రంలోని పివిసి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా 50 మంది టీబీ రోగులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నివారణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా వారి వంతు కృషి చేస్తున్నారని ఇందుకుగాను మదనపల్లి పట్టణంలో ధాత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో ప్రతి నెల 50 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. వీరు చేస్తున్నటువంటి నిస్వార్థ సేవలందిస్తున్న దాత్రి ఫౌండేషన్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రమం తప్పకుండా దాక్టర్ల పర్యవేక్షణలో వారు సూచించిన మేరకు చికిత్సలు పొందాలని పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి అన్నారు. ఒక్కొక్క టీవీ వ్యాధిగ్రస్తుడికి సుమారు 500 రూపాయలు పైచిలుకు విలువగల పౌష్టికాహార వస్తువులను మదనపల్లి దాత్రి ఫౌండేషన్ వారు అందజేయడం చాలా అభినందనీయమని డాక్టర్ రమేష్ బాబు అన్నారు. ఈ పౌష్టికాహారంతో పాటు మందులను కూడా క్రమం తప్పకుండా తీసుకున్నట్లయితే ఆరు నెలలకే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందని ఆయన అన్నారు. ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలోనే కాకుండా క్షయ వ్యాధిగ్రస్తులు ఎక్కువ శాతం వాల్మీకిపురం పరిసర ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నారని తెలియడంతో చికిత్సలతో పాటు వ్యాధిగ్రస్తుడికి సరైన పౌష్టికాహారం కూడా తీసుకున్నట్లయితే తొందరగా వ్యాధి నుండి బయటపడవచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ నుండి ఆరు నెలల పాటు నెలకు సుమారు 50 మందికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, ధాత్రి ఫౌండేషన్ టీం సభ్యులు మురళి,రమణ,సరయు, టీబి యూనిట్ వైద్య సిబ్బంది ఎం పి హెచ్ ఎస్ మురళి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వై నాగిరెడ్డి, సిహెచ్ఓలు అమృత, మౌనిక,సృజన, రూప,ఏఎన్ఎం సరోజమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక వార్డు

సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనేయులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే హై రిస్క్ గర్భిణుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనే యులు, ఆర్ఎంఓ డాక్టర్ దివాకర్లు అన్నారు. గురువారం వారు ఆసుపత్రిలోని మెటర్నటీ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో 15 బెడ్స్ హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మనీరు తగ్గిపోయిన వారు, రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నవారు. రక్తపోటు, చక్కెరవ్యాధి ఉన్నవారిని ఈ వార్డులో చేర్పించి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వాలంటీర్లు హైరిస్క్ గర్భిణులను గుర్తిస్తే వారిని కాన్పుకు మూడు రోజుల ముందే ఆసుపత్రికి తీసుకొచ్చి చేర్పించాలని ఆయన సూచించారు. గర్భిణులు పీహెచ్సీ నుంచి మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చేందుకు 108 అందుబాటులో లేకుంటే ప్రభుత్వమే ఒక్కో పీహెచ్సీకి రూ.5వేలు ఇచ్చిందని దీని ద్వారా ప్రైవేటుఅంబులెన్స్ పెట్టి ఐదుగురు హై రిస్క్ గర్భిణులను ఆసుపత్రికి తరలించవచ్చునని ఆయన సూచించారు. మూడు రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తర్వాత కాన్పుచేయడం జరుగుతుందన్నారు. ఈనెల 14 నుంచి ఈ కార్యక్రమం అందుబాటులోకి వచ్చిందని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఈనెల 14 నుంచి గురువారం వరకు25 మంది హైరిస్క్ గర్భిణులు రాగా వారిని ఆసుపత్రిలోనే ఉంచి చికిత్సలు అందించి కాన్పులు చేశామన్నారు. హైరిస్క్ గర్భిణులను చూసేందుకు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మాంజలి, పీపీ యూనిట్ వైద్యురాలు అనుపమతో పాటు హెడ నర్సు స్టాఫ్ నర్సులను బృందంగా వేయడం జరిగిందన్నారు. మాతా శిశుమరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వారు పేర్కొన్నారు.

మాలల హక్కుల గొంతుక పి.వి.రావు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండల మాలమహానాడు ప్రధాన కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక మాలమహానాడు కార్యాలయంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.రావు 17వ వర్ధంతి సందర్భంగా భారత రత్న రాజ్యాంగ నిర్మాత "డాక్టర్" బాబాసాహెబ్ అంబేడ్కర్, పి.వి.రావు చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ మాలమహానాడు అనునది మాలల హక్కుల కోసం, షెడ్యూల్ కులాల ఐక్యత, హక్కుల కోసం పోరాడుతున్న ఒక్క సంస్థ దీనిని పోతుల విఘ్నేశ్వర రావు స్థాపించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్గీకరణ కోసం యమ.ఆర్.పి.యస్. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో రాష్ట్రంలో మాలల ఉనికి కోసం ఏకైక నాయకుడిగా నాయకత్వాన్ని అందిపుచ్చుకుని తనకున్న ఉన్నతమైన ఉద్యోగాన్ని సైతం వదులుకుని జాతిని ఏకం చేసి వర్గీకరణ ఉద్యమాన్ని ఉధృతం చేసి సుప్రీంకోర్టులో మాలల కోసం పోరాడి విజయం సాధించారు అదే క్రమంలో ఢిల్లీలో ఉన్నప్పుడు 2005వ సంవత్సరం గుండెపోటుతో మరణించారు మన మాలల ఆరాధ్యదైవం పి.వి.రావుని కొనియాడారు. కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడు సుబాష్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, మండల నాయకులు మద్దెల బాలగంగాధర్, డి.వి.రమణ(టైలర్) అరిపెంట ఆనంద్,గుండ్లురూ రవీంద్ర, టి.శేషాద్రి, పల్లం ఎల్లప్ప, జి.రాజేంద్రబాబు,జి.విజయ్,జి.రవీంద్రబాబు, పాటూరి ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం : మండలం ఏపీ మోడల్ స్కూల్లో 8వ చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చెందిన 8వ తరగతి విద్యార్థులు 450మంది ఉన్నారని ఇందులో భాగంగా 15 మందికి మాత్రం ట్యాబ్లు పంపిణీ చేసామన్నారు. మిగిలిన వారికి కూడా పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్యామల దేవి ఎంఈఓ రామకృష్ణుడు. కొండవాండ్లపల్లి ప్రధానోపాధ్యాయుడు షామీర్ భాష ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు నాగభూషణ్ రెడ్డి, రామాంజులు, వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ ధర్మారెడ్డి, ఎంఈఓ రామకృష్ణుడు, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి ఉన్నారు.

వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం- ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు:16 లక్షల విలువగల ఎర్రచందనం దుంగలను వాహనంతో సహా స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటరమణ తెలి పారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి సోమల - కందూరు మార్గంలో తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందిచే కాపు కాశామన్నారు. ఈ నేపథ్యంలో అటువైపుగా వచ్చిన వాహనం తమను చూసి అతి వేగముగా దూసుకెళ్లిందని తెలిపారు. తమ సిబ్బందితో సహా వెంబడించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరినీ అరెస్ట్ చేసి పది ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మిగిలిన ఎనిమిది మంది తప్పించుకు పారిపోయారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

భూ కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి

న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మరింత

విశాలాంధ్ర-గాలివీడు : వ్యవసాయ పేద రైతు అయిన షేక్ షంషాద్ భూమిని కబ్జా చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు. గురువారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన సర్వే నెంబర్ 475 /477 ను పరిశీలించి మాట్లాడుతూ వృద్ధురాలు అయిన షేక్ షంషాద్‌కు 66 సెంట్లు భూమి ఆమె పేరుతో ఉందన్నారు . అదేవిధంగా ఆమే అనుభవంలో మరో ఒక ఎకరా యాభై సెంట్లు ఉందన్నారు. దాదాపు ఎనభై సంవత్సరాలు నుండి సాగుచేస్తున్నారని, అయితే కొంత మంది రాజకీయ అండ దండలతో ఎటువంటి సంబంధంలేని వ్యక్తులు అన్యాయంగా దౌర్జన్యాలు చేస్తూ ఆమెను చంపుతామని బెదిరింపులకు దిగుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్టోబర్ 22న బాదితురాలు షేక్ షంషాద్ పొలాన్ని రాత్రి సమయంలో దున్నేసారు.ఇదే విషయమై అన్నమయ్య జిల్లా ఎస్ పి కి బాధితురాలు ఫిర్యాదు చేసిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే భూ కబ్జాదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సి పి ఐ (ఎం ఎల్) ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం గాలివీడు మండల కార్యదర్శి యం.రఘునాద్,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పూసపాటి రమణ, మెరుగు చలపతి, బాధితురాలు షేక్ షంషాద్, మహ్మద్ నజీబ్ జాన్,తదితర్లు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక మండలి తొలి సమావేశంలోపాల్గొన్న షేక్ షాకీర్

విశాలాంధ్ర-పీలేరు: కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక మండలితొలి సమావేశంలో పీలేరు వైసీపీ యువ నాయకులు, ఏపీ టూరిజం కౌన్సిల్ మెంబర్ షేక్ షాకీర్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో కలెక్టర్ అన్నమయ్య జిల్లా పర్యాటకానికి సంబంధించి కీలక సూచనలు చేశారు.ముఖ్యంగా పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ పర్యాటకానికి పరిధిలో అభివృద్ధికి పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గం లో ఉన్న ధోబి ఘాట్ వద్ద వే సైడ్ అమెనీటిస్, అదే మండలం ఎర్రగుంటపల్లి వద్ద అమ్యూజ్మెంట్ పార్కు, కొత్తపల్లి చెరువు, అయ్యప్ప నాయని చెరువు సుందరీకరణ, బోటింగ్ మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు సిఫార్సు చేశారు.దీనికి సంబంధించిన నివేదికను షేక్ షాకీర్ సమావేశంలో కలెక్టర్ గిరీషా సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ తగిన ప్రతిపాదనలు రూపొందించాలని రెవెన్యూ మరియు పర్యాటకశాఖ అధికారులకు సూచించారు.హార్సీ హిల్స్ లో మెరుగైన పర్యాటక వసతులను కల్పిస్తూ.. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎంట్రన్స్ నుంచి హార్సలీ హిల్స్ పైకి ట్రెక్కింగ్, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సమావేశంలో పర్యాటక మండలి సభ్యులకి జిల్లాలోని ప్రముఖ దేవాలయాల వద్ద పర్యాటకులకు సమాచార నిమిత్తం సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని టూరిజం మరియు దేవాదాయ శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజలు మరియు అధికారులకు పర్యాటక విహార యాత్రలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా 'అన్నమయ్య దర్శిని యాత్ర' పేరుతో రాయచోటి నుంచి రెడ్డమ్మ తల్లి ఆలయం, గుర్రంకొండ, తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హార్సీ హిల్స్ లకు ఒక పర్యాటక యాత్రను, రాయచోటి నుంచి అత్తిరాల, తాళ్లపాక, నందలూరు, ఆడపూరు బౌద్ధ క్షేత్రం, ఒంటిమిట్టలకు మరొక యాత్ర దర్శిని పర్యాటకాన్ని ఏర్పాటు చేయాలని ఈ మేరకు పర్యాటకశాఖ మరియు ఆర్టీసీ సంయుక్తంగా కృషి చేయాలన్నారు.అన్నమయ్య జిల్లాలో రిలీజియస్, ఎకో, హెరిటేజ్, అడ్వెంచర్, కల్చరల్ రూరల్ టూరిజంలు అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ప్రోత్సహించడంతోపాటు అడ్వెంచర్ టూరిజన్ని కూడా జిల్లాలో ప్రమోట్ చేయాలని ఇందుకు ప్రధానంగా హార్సలీ హిల్స్, గుర్రంకొండ, మల్లయ్య కొండలలో "టూరిజం మెగా అడ్వెంచర్ ఫెస్టివల్" చేయుటకు ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపాలని పర్యటక శాఖ వారికి సూచించారు.

వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం, దళితులకు రక్షణ కరువు

- ముస్లింలకు అండగా ఉంటాం.. మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలు ఒకపక్క వైసీపీ నాయకులు సంబరాలు జరుపుకుంటూ వుంటే, మరోపక్క వైసీపీ నాయకులు నరసరావుపేటలో ఇబ్రహీం అనే ముస్లిం మైనారిటీకి చెందిన వ్యక్తిని దారుణంగా హత్య చేసి రాష్ట్ర ప్రభుత్వానికి జగన్మోహన్ రెడ్డి జన్మదినం నాడు బహుమానంగా ఇచ్చారని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి ముస్లిం మైనారిటీలు, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని, ముస్లిం, దళిత వర్గాలు భయాందోళనకు గురవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి ధ్వజమెత్తారు. రాయచోటిలోని మండిపల్లి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పల్నాడు, నరసరావుపేటలో షేక్ ఇబ్రహీం అనే వ్యక్తి వక్ఫ్ బోర్డ్ ఆస్తి ఆక్రమణపై న్యాయపోరాటం చేస్తే కొంతమంది వైసిపి నాయకులు న్యాయ పోరాటం ఎదుర్కోలేక అతనిని దారుణంగా చంపడం అన్యాయమన్నారు. జగన్మోహన్ రెడ్డి 2019వ సంవత్సరంలో ముస్లిం మైనారిటీల కోసం 'నేను ఉన్నాను 'నేను వస్తున్నాను' నేను వింటున్నాను' అనే నినాదాలతో ముస్లిం మైనారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు ఎటువంటి రక్షణ లేక పోవడం, దీనిపై ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వానికి ముస్లిం మైనారిటీలపై ఎటువంటి చిత్తశుద్ధి ఉన్నా నరసరావుపేటలో జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నేరస్తులను కఠినంగా చర్యలు తీసుకోవాలని మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు.

నిన్న హామీ... నేడు పనులు

- రాంప్రసాదరెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు బుధవారం హామీ ఇచ్చి గురువారం పనులు ప్రారంభిం చడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లె రోడ్డు నుంచి సుద్దాలవాండ్లపల్లికి వెళ్లే రహదారి భూగర్భ డ్రైనేజీ పనులు చేసి రోడ్డు అస్తవ్యస్తంగా తయారయింది. ఈ రోడ్డును అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం అయితే ఆ రహదారికి ఇరువైపులా ఉండే ప్రజలు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని తమ దాహదారిని పరిశీలించి సమస్య పరిష్కారం చేయాలని ప్రజల కోరారు. రాంప్రసాద్ రెడ్డి రోడ్డును పరిశీలించి ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందికరంగా తయారైన ఈ రోడ్డును తమ సొంత నిధులతో వెంటనే మరమ్మతులు చేయిస్తానని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. వెంటనే రాంప్రసాద్ రెడ్డి గురువారం జెసిబి ని పెట్టి తన ముఖ్య అనుచరుడైన విష్ణువర్ధన్ రెడ్డిని నియమించి రోడ్డు పర్యవేక్షణ చేస్తూ చక్కగా రోడ్డును మరమ్మతులు చేస్తున్నారు. వాహనాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు ఏర్పాటు అవుతున్నది . ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు రోడ్డు మరమ్మత్తు చేస్తుండడం తో ప్రజలు రోడ్డు పనుల పర్యవేక్షణలో అక్కడే ఉంటున్నారు. ఈ రహదారిలో వందలాది ఇండ్లు నిర్మాణాలు జరిగి కాపురాలు ఉంటున్నారు. ఇళ్లలోని ప్రజలు మరియు స్కూలుకు వెళ్లే పిల్లలు, వీరబ్రహ్మం స్వామి అయ్యప్ప స్వామి దేవాలయాలకు వెళ్లే భక్తులు మురుగు, డ్రైనేజ్ నీటిలో నడవాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యంగా రాత్రులు వెళ్లాలంటే నరకయాతన అనుభవించేవారు. ఈ రోడ్డు మరమ్మత్తు చేయడం వల్ల మహిళలు కూడా రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారం లేకపోయినా ఇచ్చిన హామీ ని తన సొంత నిధులతో అమలు చేయడం హర్షించదగ్గ విషయం.

వైసీపీ సభ్యత సంస్కారాలు మానవతానికి తిలోదకాలు ఇచ్చిన పార్టీ: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్ రమేష్ రెడ్డి సూచన మేరకు ఇదేం కర్మ కార్యక్రమం 27వ వార్డు లో జరిగినది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంకోసమే జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పెట్టినట్టుందన్నారు. తనపార్టీ ద్వారా జగన్, ఇన్నేళ్లలో ప్రజలకకు ఏంసందేశం ఇచ్చాడు? బూతులు తిట్టించడం తప్ప అని ఎద్దేవా చేశారు. పేద ప్రజల రక్తాన్ని పీల్చుకొని వైసిపి నాయకులు తింటున్నారు ప్రతి ఒక్కరి నోటి నుండి వినిపిస్తున్న మాట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఓటు వేసి ఖర్మ అనుభవిస్తున్నామని చెబుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు సైఫ్, ఐ టి డి పి రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తార్ జావేద్, రాజంపేట పార్లమెంటరీ బీసీ కార్యదర్శి రామచంద్ర, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మొహమ్మద్ అర్షద్, ఇర్షద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించొచ్చు

విశాలాంధ్ర-రామాపురం : విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించ వచ్చు అని కెవికె శాస్త్రవేత్తలైన డాక్టర్ బి.శిల్పకళ డాక్టర్ కె సాయి మహేశ్వరిని అన్నారు. బండపల్లి గ్రామ పరిధిలోని సుబ్బరాయుడు అనే రైతు పొలంలో ప్రకృతి వ్యవసాయం మీద గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో వివిధ కషాయాల తయారీతో పురుగులను తెగుళ్లను నియంత్రించవచ్చని తెలిపారు. లింగాకర్ష బుట్టలు, జిగురు పల్లాలు, డెల్టా ఎరలు రామాపురం పరిధిలోని పలు రైతులకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం అనుకరించడానికి రైతులు ఉత్సాహం చూపాలని దీర్ఘకాలిక దిగుబడితో లాభాలు పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వికేశాస్త్రవేత్తలైన డాక్టర్ వి శిల్పకళ, డాక్టర్ కే సాయి మహేశ్వరి. మండల ప్రకృతి యాంకర్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పశువులలో బొబ్బర్ల వైరస్ వైద్యానికి నోచుకోక పాడి రైతుల ఆవేదన

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని పలు గ్రామాలలో పశువులకు ముఖ్యంగా గోజాతికి బొబ్బర్ల వైరస్ సోకి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులలో ఈ వైరస్ ప్రభావంగా శరీరంలో పూర్తిగా దద్దులు రావడంతో వందలాది ఆవులకు పశువులకు ఈ వ్యాధి సోకడం కారణంగా వైద్య చికిత్సలు తెలియక ప్రత్యేకంగా వాటిని ఉంచలేక వైరస్ ప్రభావంగా అన్ని ఆవులు దెబ్బతింటు ఉన్నాయని రైతులు నాగభూషణం రాచపల్లికి చెందిన కొందురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా ఈ వింత వ్యాధి వలన వైద్యుల సలహా మేరకు వ్యాక్సిన్లు చికిత్సలు చేయించిన ఫలితం లేక మూగజీవాలు కంటి ఎదుటనే అసువులు బాస్తున్నట్లు రైతులు వేలాది రూపాయల పశువులు ఈ విధంగా కావడం తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు గుర్తించి వ్యాధికి సంబంధించిన చికిత్సలు వ్యాక్సిన్లు వేసి పశుసంపదను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

ఘనంగా రామానుజం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి శ్రీ సాయి వికాస్ హై స్కూల్ నందు రెడ్డయ్య అధ్వర్యంలో గురువారం నాడు లెక్కల మాంత్రికుడు శ్రీ రామానుజం 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఏబి.ఎస్ ప్రసాద్ తన కుమారుడు సాయితేజ జ్ఞాపకార్థం అన్ని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గణితం లో టాలెంట్ టెస్ట్ నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను గణిత మాంత్రికుడు గణిత శాస్త్రవేత్త డాక్టర్ రామానుజం జయంతి సందర్భంగా టాలెంట్ టెస్టులో గెలుపొందిన నిహాల్ మొదటి కుమార్ రెండవ సాత్విక్ మూడవ బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాజిభాస్కర్ ప్రసన్న లక్ష్మీ పద్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.